**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 25 మే 2025 పేజీలు : 5 వేల : 2.00


## జహీరాబాద్ కు సీఎం వరాలు


# కోట్ల అభివృద్ధి పనులకు హామీ




సీఎం రేవంత్రెడ్డి జహీరాబాద్ ని యోజవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. హుగ్గెల్లి చౌరస్తా వద్ద మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ, ఝరాసంగం మండలం మాచునూర్ గ్రామ శివారులో నిర్మించిన కేంద్రీయ విద్యాలయ భవనం, నీమ్జ్ 9.5 కిలో మీటర్ల ఫోర్లైన్ రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. అక్కడి నుంచి పస్తాపూర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సభావేదికకు చేరుకొని ప్రాంగణం వద్ద వివిధ శాఖల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి మాట్లాడారు. అనంతరం మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ సురేశ్షెట్కార్, ఎమ్మెల్యేలు మాణిక్రావు, సంజీవ్రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రతిపాదనల మేరకు సీఎం రేవంత్వేల కోట్ల అభివృద్ధి పనులకు హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సర్టిఫికెట్లు, డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.126.54 కోట్ల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, కార్పొరేషన్ల చైర్మన్లు గిరిధర్రెడ్డి, నిర్మల జగ్గారెడ్డి, ఫయీం, కాంగ్రెస్నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి చంద్రశేఖర్, నాయకులు ఉజ్వల్రెడ్డి, తన్వీర్, హన్మంత్రావు పాటిల్, శ్రీనివాస్రెడ్డి, రామలింగారెడ్డి, భాస్కర్రెడ్డి, కండెం నర్సింహులు, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతకు సీక్రెట్ గా రాస్తే. కుట్రతో లీక్

# చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపన




బిఆర్ఎస్ నేత సి ఆర్ కు సీక్రెట్గా రాసిన లేఖ బయటకు రావడంపై కవిత ఆందోళన. ఇదివరకు కూడా లెటర్ ద్వారానే తన అభిప్రాయాలను తెలిపాను. గత వారంరోజుల క్రితం ఈ లెటర్ రాశాను. సీక్రెట్ గా రాస్తే. కుట్రతో లీక్ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. పార్టీలో కుట్రలు జరుగుతున్నాయని ఇటీవల తెలిపాను.. చెప్పిన కొద్ది రోజుల్లోనే ఈ లేఖ బహిర్గతం కావడం అంతర్గతంగా ఏంజరుగుతోందని అర్థమవుతోందన్నారు. తన తండ్రి, బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ కు రాసిన లేఖపై ఎమ్మెల్సీ కవిత క్లారిటీ ఇచ్చారు. "ఆ లేఖ రాసింది నేను అయితే నా తండ్రి, బీఆర్ ఎస్ నేత, మా పార్టీ అధినేతకు రాసిన లేఖ బయటికి రావడం బాధకరం" అన్నారు. 'రెండు వారాలక్రితం లేఖ రాశాను. ఆ లేఖనాదే పర్సనల్ ఎజెండా ఏమీ లేదు. కార్యకర్తలు అభిప్రాయాలే చెప్పాను. నా వ్యక్తిగత అభిప్రాయాలను చెప్పలేదు" అన్నారు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. కేసీఆర్ దేవుడు. అయితే ఆయన చుట్టూ కొన్ని దయ్యాలున్నాయి. వాళ్లవల్లే నా లేఖ బయటికి వచ్చింది . అంతర్గతంగా నేను రాసిన లేఖ బయటికు రావడంలో కుట్ర ఉందన్నారు కవిత. నా లేఖే బయటికి వచ్చిందంటే పార్టీలో సామాన్యుల పరిస్థితి ఏంటని కవిత ప్రశ్నించారు. కేసీఆర్ మా నాయకుడు, కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తామన్నారు స్పష్టం చేశారు ఎమ్మెల్సీ కవిత. పార్టీలో లోపాలను సవరించుకుంటేనే భవిష్యత్ ఉంటుందన్నారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు వైఫల్యం చెందాయి.. ఆ రెండు పార్టీలకు కేసీఆరే ప్రత్యామ్నాయం అన్నారు.

## హైదరాబాద్ ను నైపుణ్య రాజధానిగా

# తీర్చిదిద్దుతం మంత్రి శ్రీధర్ బాబు




డిగ్రీ పూర్తిచేసిన ప్రతి స్టూడెంట్ కు ఉద్యోగం లభించేలా స్కిల్ ట్రైనింగ్ ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్ ను భారతదేశ నైపుణ్య రాజధానిగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. శుక్రవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ ఈ), నాస్కామ్/ఐటీఐటీఈఎస్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ మధ్య హయ్యర్ ఎడ్యుకేషన్ లో ఎమర్జింగ్ టెక్నాలజీ స్కిల్స్ అందించేందుకు గానూ ఎంవోయూ కుదిరింది. మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో నాస్కామ్ సీఈవో డాక్టర్ అభిలాషా గౌర్, కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి ఎంవోయూపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ వర్సిటీలు కూడా నైపుణ్య శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లుగా (ఏటీసీ) మార్చామని, వాటిల్లో చదివే ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే లక్ష్యంతో ఉన్నామని చెప్పారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యాసంస్థల సహకారంతో తగిన నైపుణ్యాలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలను విద్యార్థులకు అందించడంపై దృష్టి సారించామని వివరించారు. దీనికి అనుగుణంగా టీచింగ్ లోనూ మార్పులు చేస్తున్నట్టు తెలిపారు. టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో కొత్త కరికులం ద్వారా విద్యార్థుల ఉపాధి సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నాలు చేస్తున్నట్టు వివరించారు. నాస్కామ్ తో ఒప్పందం ద్వారా ఇంజినీరింగ్, నాన్ –ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు ఫ్యాకల్టీకి డిజిటల్ మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సస్టైనబుల్ సైన్సెస్ వంటి ఎమర్జింగ్ కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్టు చెప్పారు. నాస్కామ్? సీఈఓ డాక్టర్ అభిలాషా గౌర్ మాట్లాడుతూ విద్యార్థులకు మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యం అవసరమని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ ఇస్తామని, వర్సిటీలు క్రెడిట్స్ కూడా ఇచ్చే యోచనలో ఉన్నాయని వివరించారు. ఐటీ సెక్టార్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధి అవకాశాలే లక్ష్యంగా శిక్షణ ఇవ్వబోతున్నట్టు చెప్పారు.


## కామారెడ్డి జిల్లాలో దారుణం

# పిచ్చికుక్క కాటుకు మహిళ మృతి




కామారెడ్డి జిల్లాలో దారుణం జరిగింది. పిచ్చికుక్క కాటుకు మహిళ మృతి చెందింది. దోమకొండ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన చింపాల్ల రేణమ్మ అనే మహిళ గత కొద్ది రోజుల క్రితం వాకిలి ఊడుస్తుండగా కుక్క మొహంపై కరిచింది. చికిత్స కోసం ఆమెను వెంటనే హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు కుటుంబ సభ్యులు. చికిత్స పొందుతున్న రేణమన్న మే 23న మధ్యానం మృతి చెందింది మృతురాలికి భర్త, ముగ్గురు పిల్లలు దేవిక, దివ్య సంధిప్ అనే కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇలాంటి ఘటనలు పదే పదే జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు. గ్రామంలో వీధి కుక్కల బెడదను నివారించాలని కోరుతున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే మహిళ ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో వీధి కుక్కల దాడి రోజురోజుకు పెరుగుతోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా కుక్కలు మనుషులపై దాడి చేస్తున్నాయి. అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారే తప్ప కుక్కల నివారణకు చర్యలు చేపట్టడం లేదు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# చెట్టుకురేసుకుని రైతు ఆత్మహత్య...



**నార్సింగి, మే 24 (మన వార్త ప్రతినిధి నరేందర్)** తన వ్యవసాయ పొలంలో చెట్టుకూరి వేసుకొని రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్ జిల్లా నార్సింగి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంకపూర్ గ్రామానికి చెందిన బైకరి యాదగిరి 42సం అనే రైతు శు క్రవారం మధ్యాహ్నం ఇంటి నుండి బయటకు వెళ్లిపోయాడు, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రాత్రి చుట్టుపక్కల వ్యవసాయ పొలాల వద్ద ఎంత వెతికిన అతని ఆచూకీ లభించలేదని, శనివారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు, కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం ...



**నార్సింగి,మే 24 (మన వార్త ప్రతిని నరేందర్)** ప్రభుత్వ ఉపాధ్యాయులకు నార్సింగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం తో ముగిసింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగా బాయి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. శిక్షణా తరగతుల లో అందించిన శిక్షణ మంచి ఫలితాలను ఇస్తుందని, ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య అందించడంలో ఎంతో దోహదపడుతుందని. ఆమె తెలిపారు రాబోవు విద్యా సంవత్సరం లో ఉపాధ్యాయులు భావి భారత పౌరులైన విద్యార్థులకు ఉత్తమ విద్యా ప్రమాణాల తో ఉన్నత భవిష్యత్తు అందించేందుకు కృషి చేయాలని శిక్షణా పొందిన ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ రామకృష్ణ, వీరేందర్, ఆర్పీలు వాసు, శ్రీనివాస్, రాజు, కిష్టయ్య, లావణ్య, గీత, భవాని, సీఆర్పీ సాయి, నవీన పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**మల్యాల. మే 24(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ వైద్యుల అంజన్ కుమార్ , పార్టీ అధ్యక్షులు దొంగనంద రెడ్డి ,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరి గౌడ్, వెలుమా లక్ష్మారెడ్డి, దారం రెడ్డి , ముత్యాల రామలింగ రెడ్డి , తోట్ల చంద్రశేఖర్, సంత ప్రకాష్ రెడ్డి , మేక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణాచారి , నాగుల పేట సంజీవ్, నేరెళ్ల సతీష్ రెడ్డి, నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, రాజు రెడ్డి , కనకట్ల జలంధర్, ముప్పారపు సాగర్ మిట్టి శీను, నక్క అనిల్, సుల్తాన్ సుదర్శన్ , కటకం వినయ్ , గుర్రం వెంకన్న , వెంకటేష్ , మర్రి లక్ష్మణ్, దూడం రామాంజనేయులు, చిరుత మారుతి, తాళ్ల హరినాథ్, ఎండి ఇమామ్ , ప్రసాద్, ప్రతాప్, సదాశివ రెడ్డి, కంటే అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలంటూ ఇంటింటా ప్రచారం నిర్వహించిన అధ్యాపకులు



**నార్సింగి మే 24 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** నార్సింగి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం శనివారం మండలం లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల తో ఇంటింటికీ వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యా సంవత్సరం 2024 - 25 సంవత్సరానికి గాను తమ కళాశాల మెదక్ జిల్లా లో ఇంటర్ తొలి సంవత్సర ఫలితాలలో మొదటి స్థానం, ద్వితీయ సంవత్సర ఫలితాలలో తృతీయ స్థానం సాధించడం మండలానికే గర్వ కారణమని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో నిపుణులైన లెక్చరర్ లతో విద్యాభ్యాసం చేయిస్తారని, ప్రైవేట్ కళాశాల కంటే ఎంతో మెరుగ్గా ఉత్తీర్ణత శాతం తో జిల్లా లో తొలి స్థానం సాధించామని, దీనిని బట్టి విద్య నాణ్యతను అర్థం చేసుకోవచ్చని అన్నారు. మండలంలోని కళాశాలలో విద్యార్థుల విద్య కు అవసరమైన అన్ని వసతులు, సౌకర్యాలు ఉన్నాయని, పిల్లలు తమ బంగారు భవిష్యత్తు కొరకు నార్సింగి ప్రభుత్వ కళాశాలలో చేరాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చిన్న శంకరంపేటమే 24(మన వార్తా ప్రతినిధి నరేందర్)** జిల్లాలో అకాల వర్షాలు వల్ల తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. చిన్న శంకరంపేట్ మండలం అంబాజిపేట లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలు పడుతున్న కూడా కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తడవకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత తాసిల్దార్ ల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని ప్రకృతి వైపరీత్యాల అకాల వర్షాలు వల్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచినా కూడా వడ్లు కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులకు భరోసా కల్పించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల అకౌంట్లో డబ్బులు వెనువెంటనే జమ అయ్యే విధంగా చూస్తున్నామన్నారు. సన్న వడ్లకు బోనస్ కూడా అందుతుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా120 సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, నెలాఖరు వరకు మిగిలిన కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో పెట్టుకుని సిద్దిపేట జిల్లాకు 30 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలోని మొత్తం 498 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 120 ధాన్యం కొనుగోలు సెంటర్లు కొనుగోలు పూర్తి చేయడం జరిగింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటూ జిల్లాలో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్న శంకరంపేట తాసిల్దార్ మన్నన్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గో రక్షణ చట్టాన్ని అమలు చేయాలంటూ తహసిల్దార్ కు వినతి పత్రం




**చిన్న శంకరంపేట మే 24 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** గోరక్షణ చట్టాలు అమలు చేయాలని కోరుతూ దేశీ గోవంశరక్షణ సంవర్ధన సమితి, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, ల ఆధ్వర్యంలో చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మన్నన్, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ విట్టల్ లకు వినతి పత్రాలు అందజేశారు, ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షులు రాజు, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నీల శ్యామ్ లు మాట్లాడుతూ సకల దేవతా స్వరూపం గోమాత వేదకాలం నుండి గోవును ఆరాధ్య దేవతగా పూజిస్తున్నామని, దేశ ఆర్థిక వ్యవస్థ పరపుష్టితో మొదలుకొని పర్యావరణ పరిరక్షణ వ్యవసాయంతో పాటు మానవాళి ఆరోగ్య రక్షణకు గోమాత ఆధారం అని వారన్నారు, గోవులను విచ్చలవిడిగా వధించి మాంసాహారంగా ఉపయోగించుకుంటున్నారని వెంటనే గో రవాణా, గోవధను వెంటనే అరికట్టాలని వారు కోరారు, గోమాత విశిష్టతను గోమాతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, తల్లి తర్వాత తల్లి లాంటిది గోమాత అని అలాంటి గోమాత అంతరించిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందని వారు తెలిపారు, బక్రీద్ పండుగ సమీపిస్తున్నందున గో రావాన ను, గోవధను కట్టడి చేయాలని మెమోరాండం అందించడం జరిగిందని అన్నారు, గో సంరక్షణ చట్టాలను అమలు చేయాలని చట్టానికి విరుద్ధంగా కొనసాగుతున్న గోవదశాలను తక్షణమే మూసివేయాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ అఖండ ప్రముఖు విశ్వనాథ సతీష్, విహెచ్పి జాయింట్ సెక్రెటరీ మల్లేష్, సేవ ప్రముఖ్ పి శ్రీనివాస్, పుట్టి మహేందర్, శంకర్, నవీన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# హాల్ టికెట్ పై కలర్ పాస్ ఫోటో ను తప్పనిసరిగా అతికించాలి



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గ్రామ పాలన అధికారి పరీక్షలు వ్రాసే అభ్యర్థులు హాల్ టికెట్ పై కలర్ పాస్ ఫోటో ను తప్పనిసరిగా అతికించాలిని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో మే , 25 వ తేదీ న భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో నిర్వహించే గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్షలు వ్రాసే అభ్యర్థులు హాల్ టికెట్ పై కలర్ పాస్ ఫోటో ను అతికించాలని , ఫోటో పై తాను పని చేస్తున్న డిపార్ట్మెంట్ కంట్రోల్ అధికారి ధ్రువీకరణ సంతకం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అదే రకమైన మరొక కలర్ పాస్ ఫోటో ను వెంట తెచ్చుకోవాలని , అదే విధంగా ఆధార్ కార్డ్ ను తెచ్చుకోవాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్ష వ్రాసే అభ్యర్థులు బ్లూ బాల్ పెన్ లేక బ్లాక్ బాల్ పెన్ గాని వెంట తెచ్చు కోవాలన్నారు. ఆదివారం ఉదయం 10:30 నుంచి 1:30 వరకు నిర్వహించబడు తుందన్నందున అభ్యర్థులు ఉదయం 9 గంటల కే పరీక్ష కేంద్రం చేరుకోవాలని , 10 గంటలకు గేటు మూసి వేయడం జరుగుతుందని , 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించాలన్నారు. అభ్యర్థులు తమ వెంట సెల్ ఫోన్ , క్యాలిక్యులేటర్ , గడియారం , వంటి తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకూడదని తెలియ జేశారు. పరీక్షా కేంద్రం పరిధిలో సెక్షన్ 163 “బిఎన్ఎస్ఎస్” యాక్ట్ ప్రకారం నిషేధిత ఆజ్ఞలు అమలులో ఉంటాయని , పరీక్షా కేంద్రానికి సమీపంలో ఉన్నటువంటి జిరాక్స్ షాపులు పరీక్షల సమయంలో మూసివేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల హాజరు నమోదు చేసి వెంటనే నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి వెన్నెల కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ వరప్రసాద్ , డిటిఓ సంపూర్ణ , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి , ప్రధానోపాధ్యాయులు రంగరాజన్ , పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగ యువతను బలోపేతం చేయాలి



**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**-సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

శనివారం రోజున కలెక్టర్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస పథకం పై భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లతో కలిసి కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగుల ఆర్థిక ప్రగతిని పెంపొందించే విధంగా యూనిట్ల ఎంపిక జరగాలన్నారు. ఎస్సీ.ఎస్టీ. బిసి. మైనారిటీ ఈ బి సి నిరుద్యోగుల కుటుంబాల జీవన ప్రగతి రాణించే విధంగా రాజీవ్ యువ వికాస పథకం క్రింద యూనిట్లను నెలకొల్పుకునే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అన్ని కుటుంబాలకు సమన్యాయం జరిగే విధంగా పారదర్శకతతో చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు యూనిట్ల ఎంపిక విధానం అవగాహనతో జరగాలన్నారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాస పథకం నిలవాలని , సాధికారిత సాధించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి , డిఆర్ డిఏ పిడి నాగిరెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యాంసుందర్ , బీసీ సంక్షేమ అధికారి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ జన్మదినం

### సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హన్మకొండ మే24(మనవార్త ప్రతినిధి)**:తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ గుమ్మా మహేష్ కుమార్ గౌడ్ 59వ జన్మదిన సందర్భంగా హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటే,కర్ర హరీష్ రెడ్డి, రైతు రాజు, కందుకూరి పూర్ణచందర్, రూపురెడ్డి సాయిరెడ్డి, పోలేపాక అశోక్, పొన్నాల రఘు, రాజేష్, బిజిలి సంపత్ బత్తుల స్వాతి, యూత్ నాయకులు సింగారపు బాబ్జి, సౌరం చరణ్, తో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దారును సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**నిజాంపేట మే 24 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఏ శ్రీనివాస్, ను శనివారం మాజీ మండల కోఆప్షన్ గౌస్, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ పరంగా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తహసిల్దార్ దృష్టికి తీసుకురావాలన్నారు. రైతుల భూసమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి



**నిజాంపేట మే 24 (మన భర్త ప్రతినిధి నరేందర్)**నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన తంగేళ్లపల్లి సత్యం (37) గత 10 రోజుల క్రితం అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో ఆర్విఎం హాస్పిటల్ లో హార్ట్ కు సంబంధించిన సర్జరీ చేసి స్టంట్ వేయడం జరిగింది. మళ్లీ రెండు రోజుల తర్వాత చెకింగ్ కొరకు వెళ్లవలసి ఉండేది.శ నివారం అకస్మాత్తుగా హార్ట్ తో నొప్పి రావడంతో హాస్పిటల్ తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మరణించడం జరిగింది. సత్యం నిత్యం డ్రైవింగ్ చేస్తూ కుటుంబ జీవనం కొనసాగిస్తున్నాడు. భార్య అపర్ణ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండుతూ పిల్లలను చదివించుకుంటున్నారు.మృతుడు సత్యంకు భార్య అపర్ణ,ఇద్దరు కూతుర్లు పెద్ద కూతురు కీర్తన, చిన్న కూతురు శ్రీనిక,ఉన్నారు.కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోవడంతో భార్యాపిల్లలు అనాధాలు అయ్యే అవకాశం ఉంది,ఈ కుటుంబాన్ని ప్రభుత్వం దాతలు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ



**కల్వకుర్తి.మే 23 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి మండలంలోని ముకురాల గ్రామంలోఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరధ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్మిక సంఘంఅధ్యక్షులుసూర్య ప్రకాష్ రావు, కల్వకుర్తి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బావండ్ల మధు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, పూరీ రమేష్,ముకురాల గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, గ్రామపార్టీఅధ్యక్షులురేరయ్య,జంగయ్య,షఫీ,శరత్,మల్లేష్,పరశురాములు, మల్లేష్, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట విద్యుత్ సబ్ స్టేషన్ ల కొత్త ఫోన్ నెంబర్లు

**నిజాంపేట మే 24 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల విద్యుత్ వినియోదారులకు విద్యుత్ శాఖ వారి కొత్త నెంబర్లను కేటాయించిందని మండల విద్యుత్ శాఖ ఏఈ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు . విద్యుత్ సమస్యలు వస్తే మండలంలోని సబ్ స్టేషన్ ల నెంబర్లకు ఫోన్ చేయవచ్చునని తెలిపారు.రామాయంపేట ఏడిఈ 8712473364,నిజాంపేటఏఈ 8712473362,నిజాంపేట సబ్ స్టేషన్ 87124473437,నస్కల్ సబ్ స్టేషన్ 8712473441,బచ్చు రాజు పల్లి సబ్ స్టేషన్ 8712473449,కల్వకుంట సబ్ స్టేషన్ 8712473440,నార్ల పూర్ సబ్ స్టేషన్ 8712473448,ధర్మారం సబ్ స్టేషన్ 8712473439,ఈ నెంబర్లను వినియోగదారులు విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నఈ నెంబర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

## మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి సందర్భంగా

### పూలమాలవేసి నివాళులర్పించిన భద్రాద్రి జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 24( మన వార్తా ప్రతినిధి )**
సిపిఐ పార్టీ మాజీ జనరల్ సెక్రటరీ మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల్ల గిరిప్రసాద్ 29వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికిపూలమాలవేసినివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శేషయ్య లక్ష్మీదేవి పల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ గారు మాజీ వార్డ్ కౌన్సిలర్ భూక్య శ్రీనివాస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జములయ్య సిపిఐ నాయకులు పల్నాటి ప్రశాంత్ గారు ఎన్ ఎఫ్ 5 డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు రత్నకుమారి కుమారి జాకీర్ గారు రవి ఆదినారాయణ లింగేష్ అజయ్ పలువురు సిపిఐ నాయకులు.

# శోభాయమానంగా శ్రీనివాసుడికి వసంతోత్సవ సేవ



**-స్వర్ణగిరీశుని నిత్య కళ్యాణ మహోత్సవం..చూసి తరించిన భక్తజనం..**
**-మాడవీధులలో వెంకన్న స్వామికి తీరువీధి ఉత్సవ సేవ..**
**-జల నారాయణయుడికి ఘనంగా నక్షత్ర హారతి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ఉదయం సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. నేటి ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకు వచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారుఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. అనంతరం మన్యు సూక్త హెూమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని మాడ వీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో కొలువుదీరి ఉన్న జల నారాయణయుడికి ఆలయ అర్చకులు నక్షత్ర హారతిని సమర్పించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డొకురి ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి. మే 23 మన వార్తా ప్రతినిధి**
కల్వకుర్తి నియోజకవర్గ రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే గౌరవ కసిరెడ్డి నారాయణరెడ్డిసహకారంతో కాంగ్రెస్ పార్టీప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణాల కోసం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి లబ్ధిదారులకు ఇల్లు మంజూరు పత్రంఅందజేసి ఇంటినిర్మాణం కోరకు ముగ్గు పోసి భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి,వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,మిన్నాల డేవిడ్,రేణు రెడ్డి,మట్ట అంజయ్య,ఏదుల మచందర్,మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఏదుల శంకర్,మాజీ వార్డ్ నెంబర్ నరేందర్ గౌడ్,రాహుల్,పవన్ వాల్మీకి,సురేష్ ముదిరాజ్,రమేష్,కోల సందీప్,కోలనరసింహ,మల్లయ్య,కోలసత్తయ్య,అచ్చబోల్మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు తీపి కబురు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు



**-బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతున్నది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు అందినట్లు సమాచారం.గతంలో కామారెడ్డి వేదికగా అధికార పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించగా..ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్ల అమలుకు సబ్ కమిటీ వేస్తూనే..ముసాయిదా బిల్లును తీసుకొచ్చింది. అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించింది. స్థానిక సంస్థలు , విద్యా , ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులను తీసుకొచ్చింది. వాటిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసి..ఆ వెంటనే కేంద్రానికి పంపించింది.సీఎం కీలక ఆదేశాలు.ఒక వేళ కేంద్రం 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపకుంటే..ఇచ్చిన మాట ప్రకారం రాజకీయంగా రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇటీవల జరిగిన ఓ సభలోనూ రేవంత్ రెడ్డి ఇదే అంశాన్ని వెల్లడించారు. కేంద్రం ఒప్పుకోని పక్షంలో..రాజకీయ పరంగా పార్టీ తరఫున 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే మిగతా పార్టీలకు సైతం సవాల్ విసిరారు. అన్ని పార్టీలు 42 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఆలస్యం జరుగుతుండటంతో.. కేంద్రం వైఖరిపై ఎదురుచూస్తూనే.. రాష్ట్రంలో తదుపరి కార్యాచరణను అమలు చేసేందుకు సిద్ధం అవుతున్నట్టు తెలిసింది. అందుకే.. అధికారులకు సీఎం నుంచి ఆదేశాలు వెళ్లినట్టు సమాచారం. వెంటనే 42 శాతం రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారని తెలిసింది.

# ప్రమాదకరంగా మల్రిపెల్లి బిడ్జ్ పరిసరాలు



**-ప్రయాణికులకు తప్పని తిప్పలు..**
**-వేములవాడ బీజేపీ రూరల్ అధ్యక్షులు బూరుగుపెల్లి పరమేష్..**
**వేములవాడ రూరల్, మే 24.( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వేములవాడ రూరల్ మల్రిపెల్లి బ్రిడ్జి కి రెండు వైపులా ప్రమాదకరంగా గుంతలు ఏర్పాడి వాహన దారులకు పరీక్ష పెడుతున్నాయి. బ్రిడ్జి పూర్తి అయినా కూడ రోడ్డు వేయకుండా వదిలి వేయడంతో ప్రయాణికులు నిత్యం నరకం చూస్తున్నారు.వర్షం కురవడంతో గుంతలు మరింత లోతయ్యి వాహన దారులకు ఇబ్బందిగా మారింది .రోడ్డు అధ్వానంగా మారి వాన నీరు నిలిచి బురదమయం అవుతున్నాయి. ఈ సందర్భంగా వేములవాడ బీజేపీ రూరల్ అధ్యక్షులు బూరుగుపెల్లి పరమేష్ మాట్లాడుతూ, ఉదయమే ఇలా ఉంటే రాత్రి పూట అటు ప్రయాణికులతో పాటు బస్సు, లారీ డ్రైవర్లు,ఇబ్బంది పడుతున్నారు. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే దుస్థితిని మార్చాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు.

## సమాజంలో ఏకత్వం మరియు శాంతి సామరస్య స్థాపనకై కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు



**-వరంగల్ జిల్లా జడ్జి వి. బి. నిర్మల గీతాంబ...**
**హనుమకొండ మే24(మనవార్త ప్రతినిధి)**:సమాజంలోని వివిధ రకాల వ్యక్తులు మధ్య నెలకొన్న వివాదాలను సామరస్యంగా శాంతిపూర్వకంగా పరిష్కరించినట్లయితే సమాజంలో శాంతిభద్రతలు పరిఢవిల్లుతాయని వీటి కోసం కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లు ఎంతగానో ఉపయుక్తమని వరంగల్ జిల్లా జడ్జి వి. బి. నిర్మలా గీతాంబా అన్నారు. శనివారం వరంగల్లులో మూడు కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను న్యాయమూర్తి ప్రారంభించారు. ఎల్.బి. నగర్ లో ముస్లిం కమ్యూనిటీ సెంటర్, బాపూజీ భవన్ లో ఆల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ మరియు పాపాయిపేట్ చమన్ లో వాసవి మీడియేషన్ సెంటర్లను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వహక అధ్యక్షులు జస్టిస్ సుజోయ్ పాల్ గారి ఆదేశాల మేరకు ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా సెంటర్లలో మధ్యవర్తులుగా వ్యవహరించే పెద్దమనుషులకు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఇదివరకే మూడు రోజుల శిక్షణ ఇచ్చినట్లు ఆమె ప్రకటించారు.ఈ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల్లో ఎవరైనా తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని అట్టివారికి ఉచితంగా సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తారని అన్నారు. ఏదైనా సమస్యలు పోలీస్ స్టేషన్ లేదా న్యాయస్థానాలకు వెళ్లినట్లయితే ఇరుపక్షాల మధ్య కక్షలు కార్పణ్యాలు ఇంకా పెరిగిపోయే అవకాశం ఉంటుందని అందుకే ఈ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రాల ద్వారా సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించే ప్రయత్నం చేస్తారని, అందువల్ల ఇరుపక్షాల మధ్య స్నేహబంధం బలపడుతుందన్నారు. పోలీస్ స్టేషన్లకు మరియు రెవిన్యూ అధికారుల వద్దకు వచ్చే తగాదాలను ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లకు పంపించడం ద్వారా రాజీమార్గంలో పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ విధంగా మధ్యవర్తిత్వ కేంద్రాలలో పరిష్కరించబడిన వివాదాలకు లోక్ అదాలత్ ద్వారా తీర్పులను జారీ చేస్తారని, ఇవి అంతిమమైన అప్పీలు రహితమైన తీర్పులని ఆమె తెలిపారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. సాయికుమార్ ఆయా కమ్యూనిటీ పెద్దలు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్. మే 23 మన వార్త ప్రతినిధులు**

ప్రతి ఉపాధ్యాయుడు వృత్తి నైపుణ్యంపెంపొందించుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లా స్థాయిలో 1934 మంది ఉపాధ్యాయులు, మండల స్థాయిలో 1368 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్నివిజయవంతంగా నిర్వహించినట్లు, నేటితో ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు పూర్తి అయినట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ వెల్లడించారు. తిమ్మాజీపేట, బిజినపల్లి, నగర్ కర్నూల్, మండలాలలో కొనసాగుతున్న చివరి రోజు శిక్షణతరగతులను డీఈఓ రమేష్ కుమార్. సందర్శించారు. ఉపాధ్యాయులకు రిస్పర్స్ పర్సన్లు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉపాధ్యాయులు నవీన బోధనా పద్ధతులు, నైపుణ్యాలను జోడిస్తూ మరింత సమర్థవంతమైన తరగతి బోధన పద్ధతులను కొనసాగించాలని డిఇఓ సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి వృత్యాంతర ఉపాధ్యాయ శిక్షణతరగతులుదోహదపడతాయని డిఇఓ పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీనుంచివివిధస్థాయిలలోదశలవారీగా సబ్జెక్టుల వారీగా జిల్లా వ్యాప్తంగాఏర్పాటుచేసిన 25 శిక్షణకేంద్రాల్లోఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ శెట్టి తదితరులు ఉన్నారు.

## వరంగల్ జిల్లాలో తహాశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న అవినీతి తిమింగలం




**వరంగల్ మే24(మనవార్త ప్రతినిధి ):** ప్రభుత్వ అధికారిగా రెవెన్యూశాఖలో ఆ తహాశీల్దార్ ను అవినీతి తిమింగలంతో పోల్చవచ్చు. ఆ తహాశీల్దార్ ఎక్కడ విధులు నిర్వహించినా తనకు కావాల్సింది ఇస్తే ఎలాంటి అక్రమాలనైనా చేయడంలో దిట్ట అని తెలుస్తోంది. ప్రస్తుతం వరంగల్ జిల్లాలోని ఓ మండల తహాశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న సదరు అధికారి గతంలో నగర పరిది మండలాల్లో అక్రమార్కులకు గట్టిగానే సహకరించినట్లు సమాచారం. గతం లో తహాశీల్దార్ గా విధులు నిర్వహించిన సమయంలో సదరు తహాశీల్దార్ చేసిన తప్పులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు పదుల సంఖ్యలో ఇప్పటికీ అదే కార్యాలయం చుట్టూ న్యాయం కోసం తిరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అంతేకాకుండా ఈ అధికారి ఓ మండల తహాశీల్దార్ గా విధులు నిర్వహించిన కాలంలో నిబంధనలకు విరుద్ధంగా అనేక అక్రమాలకు పాల్పడిన సదరు తహాశీల్దార్ ఓ భూమికి సంబంధించిన పాస్ బుక్ లు జారిచేయడం కోసం చనిపోయిన వ్యక్తులనే సాక్ష్యులుగా సంతకాలు కూడా పెట్టించడం గమనార్హం. అవినీతి తిమిలంగా మారిన అధికారి సదరు అధికారి ఎక్కడ విధులు నిర్వహించినా అందినకాడికి దండుకొని అక్రమాలకు పాల్పడే సదరు తహాశీల్దార్ పై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి గతం లో మండలాల్లో ఈయన విధులు నిర్వహించిన కాలంలో జరిగిన పనుల పాస్ బుక్ లు, తదితరములు. పై క్షుణ్ణంగా తనిఖీ చేస్తే తహాశీల్దార్ బండారం బయటపడే అవకాశం ఉందని సమాచారం.

## వరల్డ్ కంజ్యూమర్ రైట్స్ డబ్ల్యూ సి ఆర్ సిరిసిల్ల రాజన్న జిల్లా చైర్మన్




**-డాక్టర్. రాపల్లి వెంకట్ నియామకం..**

**వేములవాడ మే 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వినియోగదారుల సమస్యల సాధనకోసం దేశవ్యాప్తంగా సేవలు అందిస్తున్న వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ డబ్ల్యూ సి ఆర్ నిన్న హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్మన్ గా డాక్టర్ రాపల్లి వెంకట్ నీ నేషనల్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ నియామక ఉత్తర్వులు ఇచ్చారు, ఇట్టి నియామకం సంవత్సరం కాలం అమలు లో ఉంటుంది అని, వినియోగదారులకు వస్తుసేవలా నాణ్యత ప్రమాణలా విషయం లో న్యాయం చేయటం కోసం ఒక వారధి గా డబ్ల్యూ సి ఆర్ పని చేస్తున్నది. అని, ఎలాంటి మోసాలు జరిగిన డబ్ల్యూ సి ఆర్ ద్రుష్టి కి తీసుక వస్తే డబ్ల్యూ సి ఆర్ లీగల్ సెల్ వారికి న్యాయం చేసేలా కృషి చేస్తుంది అని తెలియజేసారు... వెంకటేష్ మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలు రావటానికి కృషి చేసిన డబ్ల్యూ సి ఆర్ నేషనల్ నాయకులు బలగం పూర్ణచందర్ కి, మహేందర్ కి, శ్రీశైలం కి రాష్ట్ర బాద్యులందరికి కృతజ్ఞతలు తెలియజేసారు, త్వరలో రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా బాడీ నీ కూడా ఫిలిప్ చేసి పూర్తి సేవలు వినియోగదారులకు అందించానున్నట్లు వెంకట్ తెలియజేసారు, డబ్ల్యూ సి ఆర్ లో పనిచేయడానికి ఇంట్రెస్ట్ ఉన్న వాళ్ళు తనని సంప్రదించాలి అని కోరారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యేను కలసిన పొన్నూరు కాంగ్రెస్ శ్రేణులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే (24 మన వార్తా ప్రతినిధి )**

భద్రాచలం కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ఎమ్మెల్యే, కమ్యూనిస్టు నాయకులు కూనంనేని సాంబశివరావు ని బాపట్ల జిల్లా సంగుపాలెం కోడూరు లోని వారి స్వగృహంలో పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే దిలీప్ ఆధ్వర్యంలో పొన్నూరు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొన్నూరుకీర్తిని జాతీయస్థాయిలో నిలిపిన దివంగత చెడుగుడు - కబడ్డీ క్రీడాకారులు పడమట చెంచయ్య, పడమట సుభాష్ చంద్రబోస్, జక్కా శ్రీనివాస్ ల గురించి స్మరించుకోవడం జరిగింది. పొన్నూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాడిశెట్టి సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు బొందలపాటి శ్రీను, రాజేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఫణి, రేవంత్ తదితరులు ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ పక్కన జనరల్ స్టోర్ లో చోరీ



**శంకరపట్నం:మే24(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ పక్కనే జనరల్ స్టోర్ లో చోరీ జరిగింది. శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన కారుకూరి శ్రీనివాస్ కేశవపట్నం పోలీస్ స్టేషన్ పక్కన జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. హెల్మెట్లు, సిగరెట్ డబ్బాలు ఇతర జనరల్ స్టోర్ సామాగ్రి విక్రయిస్తుండగా.. శుక్రవారం సాయంత్రం వరకు దుకాణంలో అమ్మకాలు చేసిన శ్రీనివాస్ దుకాణానికి తాళం వేసి వెళ్లిపోయాడు. శనివారం జనరల్ స్టోర్ తలుపులు తెరిచి ఉండడంతో పేపర్ బాయ్ శ్రీనివాస్ కు సమాచారం అందించాడు. వెంటనే శ్రీనివాస్ దుకాణానికి వచ్చి చూసేసరికి దుకాణంలో గ్యాస్ కౌంటర్లో 17వేల నగదు,ఐదు హెల్మెట్లు సుమారు 20వేల విలువచేసే సిగరెట్ డబ్బాలు,జనరల్ స్టోర్ సామాగ్రి దొంగలు దోచుకెళ్లారు. మండలంలోని మొలంగూర్ గ్రామంలో తాడిచెర్ల ఎల్లయ్య ల్యాండ్రీ షాపులో దొంగలు ఐదు జతల బట్టలను దోచుకెళ్లారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన 28 మందికి జైలు శిక్ష




**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్...**

**హనుమకొండ మే24(మామవార్త ప్రతినిధి):** మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా గత వారంలో 28 మంది వాహనదారులు జైలు శిక్ష అనుభవించారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని,పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్ధర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని. అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించబడుతున్నాయని, ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయములోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్లో గత వారం రోజుల్లో ట్రైసిటి ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 387 కేసులు నమోదు కాగా, ఇందులో 28 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వగా,4లక్షల 7%శీ%వేల ఆరువందల రూపాయలు వాహనదారులు ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. నమోదైన కేసుల్లో అత్యధికంగా కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 144 కేసులు నమోదు కాగా ఇందులో 14 మందికి జైలు శిక్ష పడగా,2లక్ష 20వేల రూపాయల్లో వాహనదారులు కోర్టు లో జరిమానా చెల్లించారు. ఇదే రీతిలో వరంగల్ 122 కేసులో 11మంది కి జైలు శిక్ష,1లక్ష 15వేల, ఏడువందల రూపాయల జరిమానా,హన్మకొండ పరిధిలో మొత్తం 121 కేసులు నమోదు కాగా ఇందులో ముగ్గురికి జైలు శిక్ష పడగా,మిగితా కేసుల్లో మొత్తం 1లక్ష 34వేల తొమ్మిది వందల రూపాయలు జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వాహన దారులకు సూచన చేస్తూ మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు ఆంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని. ఇకన్కైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని. వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

## కొత్తగూడెం నియోజకవర్గం లో. కాంగ్రెస్ పార్టీని. బలహీనపరిచేందుకు కుట్ర




**-కాంగ్రెస్ పార్టీని అస్థిరం చేస్తే ఊరుకోం...**

**-పార్టీకి సంబంధం లేని వారితోనే రసాభాస...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 24 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గంలో. కాంగ్రెస్ పార్టీని కొంతమంది. బస్టు పట్టించేందుకు. కుట్ర చేస్తున్నారు. మే 21వ తారీఖున జరిగిన. నియోజకవర్గ స్థాయి మీటింగ్కి. టీ పీసీసీ పరిశీలకులు. ప్రమోద్ కుమార్. శ్రావణ్ కుమార్ రెడ్డి. సమావేశానికి హాజరుకాగా. సమావేశానికి. ముందే ప్లాన్ చేసుకొని. గొడవలు సృష్టిస్తున్నారు. ఖబర్దార్. మీరు ఎలాంటి గొడవలు సృష్టించిన. ఇక్కడ చూస్తూ ఎవరు ఊరుకోరు. నిన్న గాక మొన్న పార్టీ లోకి వచ్చి. పార్టీని దిగజార్చే. ఊరుకునేది లేదు. పార్టీలోకి వచ్చి రాకముందే. మండల అధ్యక్షులు పదవులకు నామినేషన్ వేస్తున్నారు. మీరు ఏ పార్టీలో ఉంటారు వారికే తెలవదు. అలాంటి వారికి నామినేటి పోస్టు ఇచ్చి. పార్టీలో. కష్టపడే కార్యకర్తకు. సంశిష్టత స్థానం కల్పించాలని. కష్టపడ్డ కార్యకర్తకు. పదవులు దక్కాలని. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో. కాంగ్రెస్ పార్టీ. ఏ పార్టీతో పొత్తు లేకుండా ఒంటరిగానే పోటీ చేస్తది. ఈ జిల్లాలో పోదాం వీరయ్య నాయకత్వంలో. కాంగ్రెస్ పార్టీ. విజయపథంలో ముందుండి నడుం నడిపించుటకు. కంకణ కట్టుకొని పనిచేస్తున్న. అడవి శాఖ కార్పొరేషన్ చైర్మన్. ఈ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు. ఆయన నాయకత్వంలో పనిచేయటానికి. సిద్ధంగా ఉన్నారు. ఈ జిల్లాలో డిసిసి అధ్యక్షులుగా. పోదాం వీరయ్య ఉంటేనే పార్టీ సేస్కరంగా పనిచేస్తుందని. వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న. మండల అధ్యక్షులు. ఏ ఒక్క గ్రూపు రాజకీయాలకు ఆదర్శం కాకుండా. పార్టీ శ్రేయస్కర్ కే పని చేయాలని. పార్టీ ఏ పిలుపునిచ్చిన. తూచా తప్పకుండా. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో భాగంగా. ప్రజలకు చేరువే విధంగా. పనిచేయాలని. అలాంటి వ్యక్తులకి. పార్టీ పదవి ఇవ్వాలని. నిన్నగాక మొన్న పార్టీలో వచ్చిన వారికి. పదవేల కట్టబెట్టి. నిక్కర్ సేన కాంగ్రెస్ కార్యకర్తలు అన్యాయం జరగకుండా. పార్టీ పునరాలోచించి. పార్టీలో అధికారం లేకపోయినా. ఉన్న. పార్టీలో పని చేసే వ్యక్తికి. పదవిని ఇవ్వాలని. ఈ సభ ముఖంగా వేడుకుంటున్నాము.

# దళిత బంధు బాధితులు అంబేద్కర్ విగ్రహానికి వినతి



**జమ్మికుంట/హుజూరాబాద్, మే 24( మన వార్త ప్రతినిధి):**

రెండవ విడత దళిత బంధు డబ్బులు మంజూరులో మొదటి విడతలో ఐదు లక్షలు వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దళితబందు రెండవ విడత రాని బాధితులు దళితబందు సాధన సమితి ఆధ్వర్యంలో శనివారంహుజురాబాద్ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 నెలలుగా రెండవ విడత నిధులకోసం అనేక కార్యక్రమలు చేసిన ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్టుగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 27 న ఎస్సి కార్పొరేషన్ ఈ డి నుండి ఆర్డర్ కాపీ జారీ చేసినప్పటికి గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టడం లేదు, అనేక సార్లు ప్రజావాణి లో కలెక్టర్ కి వినతిపత్రం అందించాము, అయిన జూన్ 2వ తేదీ నుండి మొదలు పెడుతున్నాం అని ఈ డీ చెప్పారు. కానీ మొదటి ప్రాధాన్యత 5లక్షల వారికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాహనాలు తీసుకున్న వాళ్లకు 9లక్షల పైనే మంజూరు చేసారు. అయిన మళ్ళీ వాళ్ళకే మిగిలి ఉన్న నిధులు మంజూరు చేయడానికి జిల్లా కలెక్టర్ మరియు ఎస్సి కార్పొరేషన్ ఈ డీ లిస్ట్ తయారు చేస్తున్నారని సమాచారం అందిందని ఇదే జరిగితే దళితబందు సాధన సమితి ఆధ్వర్యంలో బాధితులం అంత ఏకమై కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కడుపు నిండినోడికే ఇంకా పెడుతారా ఒక్కరోజు కూడా మాతో కలిసి కార్యక్రమలకు రానీ వాళ్లకు ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. కడుపుకాలి రోడ్డెక్కి పోరాటాలు చేసింది మేము, అరెస్టులు అయింది మేము, కేసులు వేసుకుంది మేము ఇప్పటివరకు పూర్తిగా 10లక్షలు తీసుకొని వాళ్ళు ఉన్నారు. అలాగే డైరీ ఫర్మ్ పెట్టుకున్న వాళ్లకు 150000 వచ్చి వారి ఖాతాలో 840000 ఉన్న వాళ్ళు ఉన్నారు. మొదటగా 10లక్షలు 840000లక్షలు 5లక్షల వాళ్ళకు ఇచ్చిన తరువాతే మిగితా వాళ్ళకు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో అధికారులతో పాటు కాంగ్రెస్ పారీ నాయకుల ఇండ్ల ముట్టడి, మంత్రుల ఇండ్ల ముట్టడి చేయడానికి కూడా వెనకడుగు వేయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి సభ్యులు కోలుగూరి నరేష్, శనిగరపు రవీందర్,సరిత ,సౌజన్య, కోమల, సమ్మక్క, పాత రాజేష్, వంశీ, భాగ్య తదితర లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ కి ఆత్మీయ సన్మానం



**గంభీరావుపేట. మే 24 మన వార్త ప్రతినిధి.**

గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా నూతనంగా నియమింపబడిన కోడే రమేష్ ను ముంబయి మానేరు ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత నవీన్ సన్మానించారు ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ మండల ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతనని పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాజపా అభ్యర్థులతో గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా ముందుకు వెళ్తానని నాకు భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు నా వెంటే ఉంటూ నాకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని ఆశిస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో బాల్ నర్సు నరేష్ కుమార్ దేవేందర్ యాదవ్ అనిల్ ప్రవీణ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ ఆత్మీయ సమ్మేళనం



**వేములవాడ మే 24 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ :జాతీయ మానవ హక్కుల కమిటీ రాజన్న సిరిసిల్ల ఆత్మీయ సమ్మేళనంకు రాష్ట్ర కమిటీ చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి మాజి ఆర్మీ తన బృందం తో వేములవాడకు విచేసి స్వామి వారి దర్శనం అనంతరం జరిగిన సమావేశం లో జిల్లాలోని ప్రతి మండల సభ్యులందరికీ నియామక పత్రాలు, ఐడెంటిటీ కార్డ్స్ ఇవ్వడం జరిగింది . ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ యొక్క విధి విధానాలను సభ్యులందరికీక్లుప్తంగావివరించడం జరిగింది . ఈ సభలో జిల్లా చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి, వేములవాడ మండల చైర్మన్ తంగేళ్ల గణేష్, అదే విధంగా అన్ని మండలాలకు సంబంధించిన కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది .వేములవాడ మండల వైస్ చైర్మన్ గా కోయల్ కార్ మహేష్,జనరల్ సెక్రటరీ గా వానిక విజయ్ కుమార్,జాయింట్ సెక్రటరీ లు గా బొడ్ల సాయినాథ్,కూర వెంకటసాయి,మిట్టపల్లి మహిపాల్ రెడ్డిలనునియమించడంజరిగింది .జిల్లా చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభను సభ్యులందరూ అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేశారు.


## తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు




**జమ్మికుంట/హుజురాబాద్, మే24( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాలగోని రాములు(55) ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం ఆయన పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. రాములు చెట్టుపై నుండి పడడంతో ప్రస్తుతం జీవనోపాధి గీత కార్మిక వృత్తికి దూరమయ్యాడని, ప్రభుత్వం రాములు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గీత కార్మిక సంఘం నాయకులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు



**వాజేడు మే 24 మనవార్త**

వాజేడు మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వాజేడు మండల కాంగ్రెస్ కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ వర్మ ఆధ్వర్యంలో పంపిణి చేశారు.కొంగల గ్రామానికి చెందిన యలం లత కు 60 వేల రూపాయలు,ఏడుజర్లపెల్లి గ్రామం చెన్నం ఏమలత కు 15 వేల రూపాయలు,గట్టుపల్లి చంటి మురుమూర్ కాలనీ 43వేల రూపాయల చెక్కులను పంపిణి చేశారు.ఈ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో కాకర్లపూడి కళ్యాణ్, కాళీ క్రిష్ణ,కాజవలి, చెన్నం ఎల్లయ్య, దాట్ల వాసు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దళిత బంధు నాయకులు ముందస్తు అరెస్టు

**జమ్మికుంట, మే 24( మన వార్త ప్రతినిధి):**

దళిత బంధు రెండవ విడతను మంజూరు చేయాలని దళిత బంధు సాదనసమితి అధ్వర్యంలో హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో శనివారం తలపెట్టనున్న నిరసనకు దళిత బంధు బాధితులను తీసుకొని వెళ్లడానికి ప్రయత్నం చేస్తుండగా జమ్మికుంట బస్టాండ్ వద్ద కొలుగూరి సురేష్, మంద రాజేష్, బండారి ప్రశాంత్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. శాంతిభద్రతలో భాగంగా వారిని ముందస్తుగా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## దళిత బంధు సాధన సమితి నాయకులను అరెస్టు చేయడం హేమనియం



**–కే వీ పీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్...**

**జమ్మికుంట/హుజురాబాద్, మే 24( మన వార్త ప్రతినిధి)**

హుజురాబాద్ నియోజకవర్గం లోని రెండో విడత దళిత బంధు కోసం ఉద్యమం చేస్తున్న దళిత బంధు సాధన సమితి నాయకులను అరెస్టు చేయడం సరైంది కాదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ అన్నారు.శనివారం హుజురాబాద్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు గా హుజురాబాద్ నియోజకవర్గంలో 18 వేల కుటుంబాలకు దళిత బంధు నిధులు విడుదల చేసిన అప్పటి కెసిఆర్ ప్రభుత్వం 14 వేల కుటుంబాలు ఒకేసారి నిధులు తీసుకున్నారని మిగతా 5 వేల కుటుంబాలు అన్ని అర్హతలు ఉన్నా కూడా ప్రభుత్వం బ్యాంకులలోని ఫ్రీజింగ్ ఎత్తివేయకుండా చేస్తున్నారని అన్నారు.రెండో విడత దళిత బంధు నిధుల విడుదల కోసం 2023 వ సంవత్సరం ఎన్నికలలో మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రెండో విడత దళిత బంధు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు రెండో విడత ఫ్రీజింగ్ ఎత్తివేయకుండా కాలయాపన చేస్తూ దళితులను విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత జనవరి 28వ తేదీ ఒక ఆర్డర్ ఇస్తూ దళిత బంధు ఇస్తున్నామని చెప్పి ఎమ్మెల్సీ ఎన్నికల కోసం హడావిడిగా ప్రభుత్వం జీవో జారీ చేసి త్వరలో ఇస్తున్నామని చెప్పి ఎన్నికలు జరిగి 5 నెలలు గడుస్తున్నా దాని గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. దళిత బంధు కోసం ఉద్యమిస్తున్న నాయకుల పై కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం ప్రభుత్వనిది సరైన నిర్ణయం కాదని అన్నారు .దళిత బంధు రెండో విడత నిధులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జూన్ 2 వ తేదీ లోపు ఇవ్వాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీ పీ ఎం మండల సహాయ కార్యదర్శి కదిరే రమేష్, నాయకులు రాచపల్లి సారయ్య, మైస చేరాలు,రవి నాతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు




**జమ్మికుంట, మే 24( మన వార్త ప్రతినిధి):**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపల్ పరిధి కొత్తపల్లి లో గల స్పందన అనాధాశ్రమంలో వావిలాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వానరాశి జాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కార్యకర్త నుండి మొదలైన తన రాజకీయ ప్రస్థానం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా, యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా కాంగ్రెస్ పార్టీకి గొప్పగా సేవలందించినందుకు గాను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా శాసనమండలి సభ్యునిగా, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు ఏదో ఒక రోజు గొప్పగా అవకాశం వస్తదనడానికి ఉదాహరణ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అని చెప్పారు. రానున్న రోజులలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు, సహకార సంఘాల ఎన్నికలు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కలసికట్టుగా ముందుకెళ్లి విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిలువేరి రాజమౌళి, యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ల్యాదల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ సందాని, తూర్పాటి రాజు, సోమిడి అభిలాష్, తూర్పాటి జస్వంత్, వానరాశి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు




**–సీఐ రామకృష్ణ గౌడ్...**

**జమ్మికుంట, మే 24( మన వార్త ప్రతినిధి):**

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకాం చర్యలు తప్పవని పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు.జమ్మికుంట పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో 25 మందిని పట్టుకొని వారిని హుజరాబాద్ లోని మ్యాజిస్ట్రేట్ ముందు హాజరపరచగా వారికి సుమారు 32 వేల జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పలుమార్లు పట్టుపడేవారు మరియు మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని, మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపవద్దని అలా నడిపినచో వారిపై చట్టబరమైన చర్యలు తీసుకుంటామని సీఐ రామకృష్ణ గౌడ్ హెచ్చరించారు.మద్యం మత్తులో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని,ప్రమాదంలో కుటుంబ పెద్దదిక్కు ను కొల్పోయి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై జీవితాలను చిన్నభిన్నం చేసుకోవద్దని సూచించారు.

## వాసవి కాలనీలో ప్రభుత్వ ఉద్యోగి అక్రమ నిర్మాణం పై చర్యలు ఉండవా..?




**–మొద్దు నిద్రలో అధికారులు...!**

**–ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి ప్రభుత్వానికే లక్షల్లో టోపీ...!**

**తెలంగాణ స్టేట్ బ్యూరో భాస్కర్ చారి, మే 24(మనవార్త)**

సరూర్ నగర్ సర్కిల్ పరిధిలోని వాసవీ కాలనీలో ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి ప్రభుత్వానికే లక్షల్లో టోపీ పెడుతూ భారీ అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నాడు..! అధికారుల అండ మెండుగా ఉండడంతో సదరు అక్రమ నిర్మాణదారుడు యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా అనుమతులకు మించి అంతస్తులు అక్రమంగా నిర్మిస్తున్నాడు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా హైకోర్టు నుంచి అధికారులకు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసిన ఆగని అక్రమ నిర్మాణాలు. బాధ్యత కలిగిన అధికారులు తమకేమీ పట్టనట్టుగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ వారు ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన టౌన్ ప్లానింగ్ అధికారులకు ఈ అక్రమ నిర్మాణం వద్ద నుండి పెద్ద మొత్తంలో ముడుపులు అందాయని అందుకే వారు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి..! అధికారుల అండ నాకు ఉన్నంతకాలం నాకేం ఇబ్బంది లేదన్నట్టుగా పలువురికి చెబుతున్న నిర్మాణదారుడు..!టౌన్ ప్లానింగ్ అధికారులు బాధ్యతగా ఉన్నట్టయితే ఇలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా చేయాలే తప్ప ఇలా అక్రమ సంపాదనకు పాల్పడడం హేయమైన చర్య అని ప్రజలు ఛీ కొడుతున్నారు. ప్రజలు కట్టిన పన్నులను లక్షల్లో వేతనాలుగా తీసుకుంటూ ప్రభుత్వం కోసం ప్రజల కోసం పనిచేయాలే తప్ప వ్యక్తిగత ఆదాయం కోసం పనిచేయడం ఎంతవరకు సబబు అని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు నిజంగా బాధ్యత కలిగిన అధికారులే అయితే తమపై ఉన్న మచ్చను తొలగించుకొని వెంటనే ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.